# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిస్టర్ నెం. 4906)
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం. 2/2021 తేది. 22-11-2021

కామ్రేడ్స్,

మన రాష్ట్ర మహాసభలు తేది. 20-10-2021 నుండి 21-10-2021 వరకు యాదగిరి గుట్ట (రెడ్ల సత్రం)లో జరిగినవి. అవి నిర్వహించుటకు సహకరించిన ఆహ్వాన సంఘం వారికి మరియు మీ కందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన ఆహ్వానాన్ని అందుకొని వచ్చిన అతిధులకు కూడా కృతజ్ఞతలు. వాటిని నిర్వహించుటలో ఏమైనా పొరపాట్లు జరిగినచో ట్రేడ్ యూనియన్ స్పిరిట్‌తో మాత్రమే చూడాలని విజ్ఞప్తి. మన ముందున్న సమస్యలు పరిష్కరించుటలో మరియు రెండవ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో మన పాత్రను బాధ్యతగా నిర్వహించుట మనందరి బాధ్యత.

2) ఢిల్లీ బార్డర్‌లో 359 రోజులు పోరాటం చేసిన రైతు సోదరుల సమ్మెతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చింది. ఇది మరుపురాని ఘటన. వారికి వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలను ఉపసంహరించుకుంటామని స్వయాన ప్రధాని గారు ప్రకటించుట రైతుల విజయంగా గుర్తించాలి. వారి పోరాటానికి ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్. విప్లవాభివందనములు తెలియజేస్తున్నది. అదే స్ఫూర్తిని బి.ఎస్.ఎన్.ఎల్.లోని కార్మిక సంఘాలు ఇదే పోరాట పటిమను అనుసరించి కంపెనీని మరియు కార్మికులను రక్షించుకుంటామని ప్రతిన పూనాలి.

3) తేది. 24-11-2021 నాటికి ఎన్.ఎఫ్.పి.టి.ఇ./ఎన్.ఎఫ్.టి.ఇ. ఆవిర్భవించి 67 సంవత్సరములు పూర్తయింది. ఆ సందర్భముగా సమావేశాలు నిర్వహించి మనము సాధించిన విజయాలను అందరికి తెలియజేయాలని విజ్ఞప్తి.

4) ప్రస్తుత తరుణంలో ఏ ఒక్క యూనియన్ / అసోసియేషన్ ఆల్ ఇండియా సమస్యలు ఒంటరిగా సాధించలేవనేది తెలిసింది. ఏ.యు.ఎ.బి. పోరాట ఫలితంగానే ఈ మధ్యలో మన సమస్యలు పరిష్కారానికి మార్గాలు కనబడుతున్నాయి. ఈ పోరాటాలలో ఎన్.ఎఫ్.టి.ఇ. అన్ని యూనియన్లు మరియు అసోసియేషన్లను ఒకే తాటిపై తేవడంలో సఫలీకృతమైంది. ఇప్పుడిప్పుడే మూడవ(3) వేజ్ రివిజన్ ఒక దారికి రాబోతున్నది. వేజ్ రివిజన్ కమిటీ చైర్మన్‌గా శ్రీ ఆర్.కె. గోయల్ గారిని నియమించారు. తేది. 18-11-2021న సమావేశం జరిగినది. దానిలో ఎన్.ఎఫ్.టి.ఇ. ప్రతిపాదించిన సమస్యలు పరిగణలోనికి తీసుకొని వేజ్ రివిజన్ జరుగుతుందని తెలియవచ్చింది. వేజ్ రివిజన్ వల్ల స్టాగినేషన్ మరియు వేజ్ లాస్ ఉండకూడదనే వాదనకు అందరు సమ్మతించారు. ఫిట్‌మెంట్‌పై చాలా రకాలుగా వార్తలు వస్తున్నాయి అవి లేనిపోని గందర గోళాన్ని

కూడా సృష్టిస్తున్నాయి. ఇవి బాధ్యత లేనివారు చేసే ప్రచారంగా గ్రహించాలి. 9.4% ఐ.డి.ఎ.ను పరిగణలోనికి తీసుకొని స్కేల్స్ నిర్ణయించి, దానిపై 0% ఫిట్‌మెంట్ లేక 5 % ఫిట్‌మెంట్ ఇస్తే ఎంత ఖర్చు అవుతుంది అని లెక్కలు వేసుకని మేనేజ్‌మెంట్ తేది. 03-12-2021న జరిగే సమావేశంలో చర్చ జరుగుతుంది. అప్పటి వరకు అనవసర రాద్ధాంతాలు చేయవద్దని మనవి.

5) 2022 సంIIరానికి సర్కిల్ యూనియన్ క్యాలండర్లు ప్రింట్ చేసి జిల్లా కార్యదర్శులకు పంపించబడును.

6) మన కేంద్ర యూనియన్ కార్యవర్గ సమావేశములు తేది. 07-01-2022 నుండి తేది. 08-01-2022 వరకు గౌహతి (అస్సాం) లో జరుగును.

7) సర్కిల్ కౌన్సిల్ సమావేశములు తేది. 06-12-2021 న జరుగును. ఎ.యు.ఎ.బి వారు తేది. 08-07-2021న ఇచ్చిన నోటీస్‌పై డి.ఓ.టి.తో తేది. 24-11-2021న సమావేశము జరుగునని తెలిసినది. సమావేశం తర్వాత వివరాలు తెలియగలవు.

8) తేది. 16-11-2021న ఆదిలాబాద్, తేది. 17-11-2021న నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశములు జరిగినవి. వాటికి సర్కిల్ అధ్యక్షులు, కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి, సర్కిల్ కోశాధికారి గార్లు హాజరైనారు. వాటిని నిర్వహించిన జిల్లా కార్యదర్శులకు సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది. తేది. 20-11-2021న ఖమ్మంలో ఆర్గనైజేషన్ సమావేశము జరిగినది. దానిలో ప్రస్తుత తరుణంలో ఉన్న సమస్యలను సర్కిల్ కార్యదర్శి గారు అందరికి తెలియజేయడం జరిగినది. సమావేశానికి సర్కిల్ అధ్యక్షులు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి, సర్కిల్ కోశాధికారి మరియు హైదరాబాద్ జిల్లా కామ్రేడ్లు కూడా హాజరైనారు.

9) జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి మీ మీ జిల్లాలలో వున్న రూల్ -8, రూల్ -9ల వివరాలు తెలుపాలని సర్కిల్ యూనియన్ కోరింది. ఒక సంగారెడ్డి జిల్లా మినహా ఎవ్వరూ కూడా తెలుపలేదు. కావున వెంటనే తెలియజేయాలి. మరియు జిల్లాలలో బ్రాంచీలు ఏర్పాటు చేయని వారు కొత్త బ్రాంచీలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి. నూతనంగా ఎన్నికైన సర్కిల్ కార్యవర్గ సభ్యుల చిరునామాలు, సర్కిల్ యూనియన్‌కు తెలియజేయాలని విజ్ఞప్తి.

*ఉద్యమాభివందనములతో...*

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.